
కథ

# చెదిరిన కల

డా. ప్రసాద్ కల్లూరి

‘‘సుజనా, ఎందుకు చెబుతున్నానో అర్థం చేసుకో. మనం సొసైటీలో ఎంతో పరువుగా బ్రతుకుతున్న వాళ్లం. ఎవరైనా చిన్నమాటంటే భరించలేము. అది కూడా ఆడపిల్ల విషయం’’ అన్న అనురూప్ గొంతులో అభ్యర్థన.

‘‘మీరు అనవసరంగా కలుగజేసుకోవద్దు. అయినా, తను ముచ్చటపడి ఇన్ని సంవత్సరాలూ నేర్చుకున్నది, నాలుగ్గ గోడల మధ్య దాచి వుంచడానికా? అదేం కుదరదు. ఆరునూరైనా దివ్య ఈ పోటీలో పాల్గొనాల్సిందే. అసలు ఇప్పటికే సెమీ ఫైనల్స్‌లో పది మందితో పోటీపడి, గెలిచింది.



అలాంటిది, వైజాగ్‌లో జరిగే గ్రాండ్ ఫినాలేకి వెళ్ల వద్దనడానికి, మీకు మనసెలా వొప్పిందండీ'' మామూలుగా మాట్లాడినట్టనిపించినా, భార్య మాట ల్లోని పంతాన్ని అనురూప్ గ్రహించకపోలేదు.

''అర్థం లేకుండా మాట్లాడకు. ఈ స్థాయిలో నాలుగు స్టేజిలుంటాయి. అది కూడా రకరకాల దుస్తులు, అందుకు తగిన పాటలతో. ఇక హావభావాల మాట నీకు తెలియనిది కాదు. నువ్వన్నట్టు, డ్యాన్సు పరంగా మన దివ్య టాపర్ కావచ్చు.

ఒక్కమారు ఆలోచించు. ఇలాంటి రియాల్టీ షోలో పిల్లలు ఎటువంటి కాస్ట్యూమ్స్ వాడుతున్నారో గమనించు. ఎంత అబ్సీన్‌గా వుంటున్నాయో నీకు తెలియదా? అలాంటిది. ఒక ఎదిగిన అమ్మాయి అలాంటి డ్రస్ వేసుకుని పార్టిసిపేట్ చేయడం అవసరమా...'' పెరిగి పోతున్న కోపాన్ని అతికష్టం మీద ఆపుకుంటూ అన్నాడు అనురూప్.

''మరీ అంత పల్లెటూరి బైతులా మాట్లాడకండి. అయినా, కూతురిగా దివ్య విషయంలో మీకన్నా ఎక్కువ బాధ్యతే నాకూ వుంది. కాని, మీ అంత మయోపిక్‌గా నేను ఆలోచించలేను. అందుకు కారణం, నాకున్న ఎక్స్‌పోజర్. లయన్స్‌క్లబ్ సెక్రెటరీగా నాకంటూ ఒక రెప్యూటేషన్ వుంది. తనను పోటీకి పంపుతున్న విషయం తండ్రిగా మీకు తెలిపానే గాని, మీ అనుమతి ఏమీ కోరలేదు.

ఎనీవే, ఈ విషయం గురించి చర్చ అనవసరం...'' అంటూ, సీరియస్‌గా లేచి, విసవిసా లోపలికి వెళ్లిపోయింది సుజన.

అనురూప్ మనస్సు చివుక్కుమంది.

భార్య మొండితనం తెలిసినా, తనవంతు ప్రయత్నం జరిగింది. కానీ, ఏమీ చేయలేని పరిస్థితి.

ఒక భర్తగా, అనురూప్‌కి ఇలాంటి అనుభవం కొత్తేమీ కాదు!?..

అంతకుముందు అనేక సందర్భాల్లో భార్యగా సుజన తన మాటలను లెక్క చేయక పోవడం అతనికి గుర్తు లేకపోలేదు.

కాని, అంతకన్నా అతణ్ణి బాధ పెట్టిన విషయం మరొకటుంది. అది, తను ఆలోచించే విధానాన్ని, తన మంకుతనాన్ని అహంభావంతో రంగరించి సుజన, కూతురు దివ్యను పూర్తిగా ప్రభావితం చేయడం.

దివ్య వయస్సు సరిగ్గా పదహారు.

అంటే, అదొక ట్రాన్సిషన్ ఫేజ్.

ప్రతి అమ్మాయికీ, అబ్బాయికీ అప్పుడప్పుడే సొంత అభిప్రాయాలు, ఆలోచనలు ఏర్పడే వయస్సు.

నిజానికి అటువంటి వయస్సులోనే తల్లిదండ్రుల నుంచి అనలెటికల్ గైడెన్స్ అవసరం. అంటే, విషయాలను విశ్లేషించి, నిర్ణయాలు తీసుకోగల్గిన తత్వాన్ని పెంపొందించ గలగాలి.

దానికి తోడు, సమాజంలోని అనేక ఆకర్షణలు పిల్లలను ప్రభావితం చేసే అవకాశం ఎక్కువ.

ఈ సంగతులన్నీ తెలియని అమాయకురాలేం గాదు, సుజన.

కానీ, చిన్నతనం నుంచీ డబ్బులో పెరిగిన అతిశయం, అహంభావంతో పాటు లెక్కలేని తనాన్ని అలవరించింది.

అనురూప్‌ది పూర్తిగా వ్యతిరేక స్వభావం.

మధ్య తరగతిలో పుట్టి, స్వయంకృషితో పెరిగి, తనకంటూ ఒక అస్థిత్వాన్ని ఏర్పరచుకున్న జీవితం.

స్వతహాగా మెతక స్వభావం అవడంతో, అనవసరపు గొడవలు ఇష్టపడని అనురూప్ మొదటనుంచి సర్దుకుపోవడం అలవరచుకున్నాడు.

అతని మంచితనాన్ని అసమర్థతగా పరిగణించింది భార్య సుజన.

తనతోపాటు, కూతుర్ని కూడా యారోగెంట్‌గా తయారుజేసి, తండ్రికి ఎదురు తిరిగే స్థితికి తీసుకువచ్చింది.

ఎనిమిదవ తరగతి నుంచే డాన్సు నేర్చుకున్న దివ్య ఎన్నో ప్రోగ్రాములిచ్చి, బహుమతులను గెలుచుకుంది. ప్రస్తుతం చదువుతున్నది జూనియర్ ఇంటరైనా, ఏనాడూ సాధన మానలేదు. కూతురి ఆసక్తిని గమనించిన సుజన, బాగా ప్రోత్సహించింది.

అలాంటి సందర్భంలో ... ''టీ'' టీవీ వారు నిర్వహించిన ''డాన్స్ ఫర్ ఎక్స్‌టసీ'' పోటీలో జిల్లా, ప్రాంతీయ స్థాయిలో నెగ్గి మెగా ఫినాలె వరకు వచ్చింది.

ఆ ఛానెల్‌లో ప్రొడ్యూసర్ కం డైరెక్టర్ స్వీకార్. అతను దివ్యకు అలాట్‌చేసిన కొరియో గ్రాఫర్ కమల్.

స్వతహాగా కమల్ మంచి కొరియోగ్రాఫర్. దానికి తోడు దివ్య ''ప్రోవెన్ డాన్సర్'' కెమిస్ట్రీ బాగా కుదిరిందని మురిసిపోయింది సుజన.

కానీ, ఎందుకో మొదటిసారి చూసినప్పుడే, కమల్ తీరు అనురూప్‌కి నచ్చలేదు. అతని డ్రస్, మాట తీరు, అవసరానికి మించి దివ్యతో అతను తీసుకుంటున్న చనువు చాలా కృతకంగా అనిపించింది.

అదేమాట అన్నాడు భార్యతో. అంతే. అపరకాళిలా మారిపోయింది.


''అనవసరంగా మీరు జోక్యం చేసుకోవద్దు. నేను చూసుకుంటాను. ఆ మాత్రం కలివిడిగా వుండటం వాళ్ల ప్రొఫెషన్‌లో మామూలే. అతనెంత టాలెంటెడో మీకు తెలీదు. స్టార్స్‌కి నేర్పిన వాడు. ఎనీవే, జస్ట్‌మైండ్ యువర్ బిజినెస్'' అంటూ వార్నింగిచ్చింది.

ఆమె మాటలు అనురూప్ మనస్సును సూటిగా తాకాయి.

అంతే, ఆ క్షణం నుంచి దివ్య విషయం గాని, కమల్ సంగతి గాని, అన్నిటికీ మించి, ''టీ'' టీవి కాంపిటీషను గురించిగాని పట్టించుకోవడం మానేశాడు.

ప్రిపరేషన్ పూర్తయ్యింది.

''ఆంటీ, రేపే వైజాగ్‌కి ప్రయాణం. మా ఇద్దరికీ గౌతమిలో రిజర్వ్ చేయించాను. అక్కడ ఆర్గనైజర్స్ రిసీవ్ చేసుకుంటారు. రెండురోజుల తర్వాత ఈవెంట్'' వివరించాడు కమల్.



అప్పటికే కమల్‌కి దివ్య వాళ్ల యింట్లో బాగా చనువు ఏర్పడింది. దానికి కారణం, సుజన అతనికిచ్చిన ఇంపార్టెన్స్.

ఏ టైంలో వచ్చినా అడ్డు చెప్పేది కాదు.

ప్రాక్టీస్ పేరుతో పన్నెండు దాటినా, పట్టించుకునేది కాదు.

అనురూప్ మౌనప్రేక్షకుడే అయ్యాడు.

సికింద్రాబాద్ స్టేషనులో స్వయంగా సెండాఫిచ్చింది సుజన. నిజానికి వాళ్లతో పాటు వైజాగ్ వెళ్లాలని చాలా అనుకున్నది. కానీ, లయన్స్‌క్లబ్ గవర్నింగ్ బాడీ మీటింగ్ వుండటంతో అయిష్టంగానే ఆగిపోయింది.

మరీ మరీ జాగ్రత్తలు చెప్పి, విజేతలుగా తిరిగి రావాలని ఆశీర్వదించింది.

మరుసటి ఉదయం, అదేపనిగా మ్రోగుతున్న సెల్ లిఫ్ట్ చేసింది సుజన.

''నమస్తే ఆంటీ! నేను, కమల్‌ని. వైజాగ్‌కు మేము క్షేమంగా చేరాం. ఆర్గనైజర్స్ వచ్చి రిసీవ్ చేసుకున్నారు. మాకు ఇక్కడ పున్నమి గెస్ట్‌హౌస్‌లో పక్క పక్క రూమ్స్ బుక్ చేశారు. ఒక దాంట్లో మన దివ్యతో పాటు, మేకప్ ఆర్టిస్ట్ రాణి వుంటుంది. మరో దాంట్లో నేను, నా అసిస్టెంట్ వుంటాము'' అన్నాడు.

కూతురి విషయంలో అతను చూపుతున్న శ్రద్ధకి మురిసిపోయింది సుజన.

అంతలో దివ్య వచ్చింది లైన్లోకి.

''మమ్మీ, వైజాగ్ చాలా బాగుంది. గెస్ట్‌హౌస్ నుంచి బీచ్ చాలా దగ్గర.

ఈవెంట్ ఎల్లుండి సాయంత్రం ఆరింటికి మొదలవుతుంది. ఇక్కడ నాకేమీ ఇబ్బంది లేదు. బై మమ్మీ'' అంటూ కట్ చేసింది.

సుజన రిలీఫ్‌గా ఫీలయింది.

విజేతగా వచ్చే కూతుర్ని ఎలా రిసీవ్ చేసుకోవాలన్నది ఆమె ఆలోచన.

అది వైజాగ్ ఆర్కే బీచ్ రోడ్డులోని పున్నమి గెస్ట్ హౌస్.

తలారా షాంపూ వేసుకుని, బ్లూ కలర్ శాటిన్ నైటీలో తల తుడుచుకుంటూ గెస్ట్ హౌస్ బాల్కనీలోకి వచ్చింది దివ్య.

దివ్యది అంతా తండ్రి పోలిక.

తెల్లగా, బొద్దుగా, వయసుకి కాస్త మించిన శరీరాకృతితో చూపరులను ఆకట్టుకునేలా వుంటుంది దివ్య.

నిజానికి, అప్పటివరకు పూర్తిగా కాంపిటీషన్ మూడ్‌లో మునిగివున్న కమల్, దివ్య అందచందాలను అంతగా గమనించలేదు.

తన గది ముందు కూర్చుని టీ తాగుతున్నాడు కమల్.

''ఏం దివ్యా, ఎలా వుంది వైజాగ్'' అడిగాడు పలకరింపుగా

ఒక చేత్తో తల తుడుచుకుంటూ ''గ్రేట్ మాస్టర్. ఐ లవ్ దిస్ ప్లేస్. నిజానికి ఇలాంటి సిటీలో టైటిల్ సాధిస్తే, అనే బిలీవబుల్'' అంది.

అలా కొంతసేపు సాగింది వారి సంభాషణ.

కబుర్లు పెంచడానికి మాట్లాడుతున్నాడే గాని, కమల్ ధ్యాసంతా వేరుగా వుంది.

చాలామంది టీనేజర్స్‌లా, లోపలి ఆచ్ఛాదన ఏమీ లేక పోవడంతో, నిండుగా ఎదిగిన కలశాలు వంపులను తెలియజేస్తూ, మొనదేలి తమ అస్థిత్వాన్ని అదే పనిగా చాటు కుంటున్నాయి. సాఫ్ట్ శాటిన్ నైటీ లోనెక్‌లోంచి, వాటి మధ్యనున్న ''క్లెఫ్ట్'' ప్రొవొకేటివ్‌గా వుంది. పాక్షికంగా ప్రదర్శితమవుతున్న ఊరు సౌందర్యం, ఏపుగా ఎదిగిన జఘనద్వయం కమల్ మనస్సులో అలజడిని రేపాయి.

ఓ మారు బలంగా తల విదిల్చుకున్నాడు.

నిజానికి అతనిలోని ''మరో కమల్'' అప్పుడే నిద్ర లేచాడు. అన్ని రోజులు తను అనవసరంగా ఏం ''మిస్'' చేసుకున్నదీ అర్థమైంది.

అంతే, అతని మెదడు షార్ప్‌గా పని చేయడం మొదలు పెట్టింది.

''దివ్యా, ఈ రోజు నేను నీకు దస్పల్లాలో లంచ్ హోస్ట్ చేస్తున్నాను. .... అఫ్ కోర్స్, అభ్యంతరం లేక పోతేనే'' అన్నాడు అర్థోక్తిగా.

''ఏంటి సార్, ఎనీథింగ్ స్పెషల్'' అడిగింది దివ్య, క్యూరియస్‌గా.

''అది సస్పెన్స్. లొకేషన్‌లో చెబుతాను. గెట్ రెడీ బైవన్,'' అంటూ తన గదిలోకి వెళ్లిపోయాడు.

అతని ప్రపోజల్‌ని చాలా క్యాజువల్‌గా తీసుకుంది దివ్య. అతను తన కొరియోగ్రాఫర్ వెరీ టాలెంటెడ్. పైగా మంచివాడు.

అంతమాత్రమే ఆలోచించింది ఆ అమ్మాయి, ఆ క్షణంలో.

''అది దస్పల్లా హోటల్!''

వైజాగ్‌లోని అతి ఖరీదైన హోటళ్లలో ఒకటి. అక్కడ దివ్యకు ట్రీట్.

ఫోన్ల మీద అన్నీ ఏర్పాట్లు జరిగిపోయాయి. అంత పరపతి వుంది, అతనికి!

ఒంటిగంటకు ఆటో ఎక్కారు ఇద్దరూ. రాణి గేటు వరకూ వచ్చింది. దారి పొడవునా తనకు పరిచయము వున్న ప్రదేశాలను గురించి వివరించాడు కమల్. దివ్యకు చాలా థ్రిల్లింగ్‌గా వుంది.

బహుశా, ఆ వయస్సు కది సహజం.

అకేషన్ కనుక ప్రత్యేకంగా తయారయ్యింది దివ్య. గంధం కలర్‌లో, వర్క్ చేసిన గాగ్రా చోళీ వేసుకుంది. అసలే లేతగా వున్న పెదాలను నాచురల్ కలర్ లిప్‌స్టిక్ మరింత అందంగా చేసింది.

రెండంగుళాల గ్లాస్ హైహీల్స్ ఎత్తును కాస్త పెంచినట్లనిపించింది.

వేసుకున్న ''సెక్సీ'' పెర్ఫ్యూమ్ మత్తుగా అనిపించి, పక్కనున్న వాళ్లను మత్తులో పడేసేలా వుంది.

తనేం తక్కువ తినలేదు కమల్. బ్లూ జీన్స్ మీద, వైట్ షార్ట్ లెంత్ షర్ట్. ఆ షర్ట్ ముందు భాగాన ''ఫర్ యు ఓన్లీ'' అన్న క్యాప్షన్.

డ్రెస్డ్ ఫర్ ఈచ్ అదర్‌లా వున్నారిద్దరూ.

కార్నర్ టేబుల్ బుక్ చేశాడు. సబ్ డ్యూడ్ లైటింగ్‌లో ఒకరికి మరొకరు కనబడని వైనం. దానికి తోడు, వైజాగ్‌లాంటి బిజీ సిటీలో పని గట్టుకుని లంచ్‌కి వచ్చేవాళ్లు తక్కువ.

అదే కమల్‌కి కావలసింది.

వెజ్ ఫ్రైడ్ రైస్, స్టఫ్డ్ కాప్సికం...

దివ్య వారిస్తున్నా వినకుండా, మొదటి స్పూన్ తనే దివ్య నోటికి అందించాడు కమల్. సీన్ క్రియేట్ చేయడం ఇష్టం లేని దివ్య, తినక తప్పలేదు.

కాకపోతే, తన నోట్లో పెట్టిన 'ఎంగిలి' స్పూన్‌ని కమల్ తన నోట్లో వెంటనే పెట్టుకోవడం అర్థం కాలేదు. పైగా అంత సీరియస్‌గా తీసుకోలేదు.

ఆ వాతావరణం బాగా నచ్చింది దివ్యకు.

ఎప్పుడూ పేరెంట్స్‌తో మాత్రమే రెస్టారెంట్లకు వెళ్లడం అలవాటు. అలాంటిది, ఒక ''యంగ్‌స్టర్''తో అలా రావడం థ్రిల్లింగా అనిపించింది.

కావాల్సినంత డబ్బు, అదే స్థాయిలో లిబర్టీ?!

తన ఆలోచనలను ''తుచ తప్పకుండా '' అనుసరించే కొరియోగ్రాఫర్ అనబడే ఫ్రెండ్?!

''హి ఈజ్ మై బెస్ట్ ఫ్రెండ్'' అని తన క్లాస్‌మేట్స్‌కి చాలాసార్లు పరిచయం చేసింది దివ్య.

అటువంటి ఫ్రెండ్‌తో, రెస్టారెంట్‌లో, అదీ ఒక్కతే...!

''వాట్ గ్రేట్ ఎక్స్పీరియన్స్'' అనుకుంది దివ్య.

ఫుడ్‌తోపాటు సంగీతాన్ని సమంగా ఆస్వాదించారు.

ఇక డెసర్ట్ టైం వచ్చింది. దివ్యను ఏమీ అడగకుండా, తనే యాపిల్ జ్యూస్ ఆర్డరిచ్చాడు.

''మాస్టర్, కనీసం ఇప్పుడైనా చెప్పండి అకేషన్ ఏమిటి..'' అడిగింది దివ్య.

''ఆరు సంవత్సరాల క్రితం నేను మూవీ కొరియోగ్రాఫర్‌గా యూనియన్ కార్డు ఇదే రోజున తీసుకున్నాను'' అన్నాడు కమల్.

''విష్ యు మెనీ సక్సస్ ఫుల్ ఇయర్స్'' షేక్ హ్యాండ్ ఇచ్చింది దివ్య.

అంతే, అవసరం లేకున్నా అయిదు నిముషాలు చేతిని నొక్కిపట్టి, పివి స్టయిల్లో చేయి విడిచాడు కమల్.

దివ్య ముఖంలో చిరునవ్వు.

అంతలో యాపిల్ జ్యూస్ వచ్చింది. దాన్ని సర్వ్ చేస్తున్నప్పుడు సర్వర్ కమల్‌వైపు అదోలా చూస్తూ నవ్వడం దివ్య గమనించలేదు.

నిజానికి గమనించే స్థితిలో లేదు. దాదాపు ట్రాన్స్‌లో వుంది!

నిజానికి, తనో స్టూడెంట్. అలాంటిది, తన డాన్స్‌కి పడిపోయిన ''ఇంత గొప్ప కొరియో గ్రాఫర్ తనను ప్రత్యేకంగా అభిమానించడం, అద్భుతంగా డాన్స్ నేర్పడంతో పాటు, అంతలా ఖర్చుపెట్టి ట్రీట్ ఇవ్వడం గర్వంగా వుంది.

''దివ్యా జ్యూస్ వచ్చి అయిదు నిముషాలయింది. కాస్త ఈ లోకం లోకి వస్తావా'' అంటూ చేతిమీద తట్టాడు కమల్.

స్పృహలోకి వచ్చింది దివ్య.

''అయాం సారీ'' అంటూ సిప్ చేయడం మొదలు పెట్టింది.

స్పీకర్లోంచి టైటానిక్ సాంగ్ వినబడుతోంది.

రెస్టారెంట్ వాళ్లకి కస్టమర్స్ పల్స్ బాగా తెలుసు.

'ఎప్పుడు, ఎవర్ని, ఎవర్ని, ఎలా, ఎలా పడగొట్టాలో' అన్నది టిప్పుతో పెట్టిన విద్య.

జ్యూస్ సిప్ చేస్తూ దివ్యనే గమనిస్తున్నాడు కమల్.


క్షణం ఆగి ''అదేంటి మాస్టర్, అంతలా చూస్తున్నారు'' అంది దివ్య.

''దివ్యా, ఇన్ దిస్ కాస్ట్యూమ్, యు లుక్ గార్జియస్'' అన్నాడు.

అంతే, దివ్య గాల్లో తేలిపోయినట్లు ఫీలయింది. బ్రాడ్ స్మైల్ ఇచ్చింది.

అయిదు నిమిషాలు గడిచాయి. తాగడం పూర్తయింది.

అంతలో వేళ్లతో కుడి కణతను నొక్కుకుంటూ, దివ్య ''అదేంటి మాస్టర్ నాకు తల తిరుగుతున్నట్లు అనిపిస్తోంది'' అంది. అప్పటికే ఆమె కళ్లుక్రమంగా



మూత పడుతున్నాయి. మెడ వెనక్కి వాలిపోతోంది.

అంతలో బేరర్ అక్కడికి వచ్చాడు. ''సార్, ఎనీథింగ్ ఎల్స్'' అన్నాడు.

''నో థాంక్స్. గెట్ మి ద బిల్'' అన్నాడు కమల్.

అతను తెచ్చాక ప్లేట్లో డబ్బుంచి ''కీప్ ద ఛేంజ్'' అన్నాడు హుందాగా.

టిప్పు భారీగా ముట్టడంతో, ఆ టిప్పు సుల్తాన్ వెళ్లిపోయాడు.

అప్పటికే దివ్య స్పృహలో లేదు.

జాగ్రత్తగా దివ్య రెండు భుజాలూ పొదివి పట్టుకుని రెస్టారెంట్ బయటికి నడిపించుకుని వచ్చాడు. స్లీప్‌వాకింగ్ సీన్‌లోలా నడిచింది దివ్య. రిసెప్షన్ దగ్గరికి రాగానే, కౌంటర్లోని అటెండెంట్ ''సర్, యు నీడ్ ఎనీ హెల్ప్'' అడిగింది. వినయంగా తల అడ్డంగా వూపాడు కమల్.

తను ముందుగానే బుక్‌చేసి వుంచిన రూం కీ కలక్ట్ చేసుకుని, లిఫ్ట్ వైపు కదిలాడు.

అయిదు నిముషాల్లో, ఎసి డబుల్ రూంలో వున్నారిద్దరూ.

మెల్లగా దివ్యను డబుల్ బెడ్ మీద పడుకోబెడుతుండగా, ఆమెలో కొద్దిపాటి కదలిక.

బలవంతాన కూడ గట్టుకుని కళ్లుతెరుస్తూ ''మనమెక్కడున్నాం'' అంది. కమల్ సమాధానం చెప్పేలోపే కళ్లు మూతలు పడ్డాయి.

కమల్ పెదాల మీద చిరునవ్వు. అంతలో బజర్ మ్రోగింది. మెల్లగా వెళ్లి తలుపు తెరిచాడు. ముందుగా ఆర్డరిచ్చిన సరుకంతా తెచ్చిపెట్టాడు బేరర్.

అసలే అతనికి స్వామి భక్తి ఎక్కువ.

అతను వెళ్లిపోగానే తలుపు బోల్ట్‌చేసి, మొబైల్‌తో తన క్లోజ్ ఫ్రండ్‌కి ఫోన్ చేశాడు. ''అంతా రెడీ. నువ్వూ, రవీ వచ్చేయండి'' అంటూ రూం నంబరు చెప్పాడు.

అటువంటి స్టార్ హోటళ్లలో పర్సనల్‌గా రూం బుక్ చేసుకున్నప్పుడు కావలసినంత ప్రైవసీ వుంటుందని కమల్‌కి తెలుసు. అందుకే, చాలా జాగ్రత్తగా ప్లాన్ చేశాడు.

ముందుగానే ప్లాన్ చేసి వుండటంతో, పది నిముషాల్లో రవి, ధీరజ్ అక్కడికి చేరుకున్నారు.

కమల్ లాగే వాళ్లూ, పేరుమోసిన కొరియోగ్రాఫర్స్.

పావుగంటలో బీరు సీసాలు ఖాళీ అయ్యాయి.

సోఫాలోనుంచి లేచి, ఒళ్లు విరుచుకున్నాడు కమల్. ''నీదే ఆలస్యం'' అంటున్న వాళ్ల మాటలు మరింత బలాన్నిస్తున్నాయి.

షర్టు విప్పుతూ బెడ్ వైపు నడిచాడు. బీరు ప్రభావం కన్నా, కోరికతోనే బాగా ఎరుపెక్కిన కళ్లు?!

దివ్య ఆదమరచి నిద్రపోతోంది.

ఎసి సైలెంట్‌గా తన పని తాను చేసుకుపోతోంది.

***

''అసలిదంతా ఎలా జరిగింది'' ఉబికి వస్తున్న కన్నీటిని దిగమింగుతూ అడిగింది సుజన.

అనురూప్ నిస్సహాయంగా, దూరంగా కూర్చుని వున్నాడు.

భయంతో దాదాపు వణికిపోతున్నది రాణి.

నాకేం తెలియదు ఆంటీ.

''లంచ్‌కని కమల్ సారు దివ్యక్కని ఒంటి గంటకు ఆటోలో పిలచుకెళ్లారు. ఆ విషయం గెస్ట్ హౌస్ కేర్ టేకర్‌కి కూడా తెలుసు.


నన్ను, కమల్‌సార్ అసిస్టెంట్‌ని భోజనం చేసి, రెస్ట్ తీసుకోమన్నారు.

అయిదు గంటలవుతుండగా దస్పల్లా హోటల్ నుంచి



# వస్తు గుణదీపిక





**అమృతపాణి అరటి పళ్ళు:** పక్వానికి వచ్చిన ఈ అరటి పళ్ళు తియ్యగా రుచిగా ఉంటాయి. పైత్య శాంతి, మేహ శాంతి కలుగజేస్తాయి. చలువ కూడా కలుగజేసి దేహపుష్టిని ఇస్తాయి. ఆకలి దప్పికలను అణగారుస్తాయి.



**అమృతఫలము:** ఆపిల్ పండునే 'అమృతఫలము' అని పేర్కొంటారు. ఈ పండు హాయిగా జీర్ణమవుతుంది. దేహపుష్టినీ, రక్తవృద్ధిని, వీర్యవృద్ధిని కలుగజేస్తుంది. వాత పిత్త శ్లేష్మాలను శాంతింపజేస్తుంది. గుండెకు బలాన్ని చేకూరుస్తుంది.

**అరటిదూట పచ్చడి:** చలవజేస్తుంది. వాత పైత్యాన్నీ, తాపాన్ని తగ్గిస్తుంది. కఫాన్ని హరిస్తుంది.



**అరటి ఆకులో భోజనం:** చూసేందుకు ఇంపుగా పరిశుభ్రంగా ఉంటుంది. జ్వరము, క్షయ, శ్లేష్మవాతం, శ్లేష్మ పైత్యం అణగారుతాయి. జఠర దీప్తి, వీర్యపుష్టి, బలం, ఆయుర్వృద్ధి, కాంతిని కలుగజేస్తుంది. పదార్థాల్లో ఉన్న విషాన్ని హరిస్తుంది.

**అల్లము:** అన్ని పైత్యాలను ఇది హరిస్తుంది. జఠరదీప్తి, బలం, వీర్యవృద్ధి, దేహపుష్టి, కాంతిని కలుగజేస్తుంది. రుచి పుట్టిస్తుంది. మేహము, పాండు, ఉబ్బు, కడుపులో బల్ల, శూల, శోష, అరుచి, గొంతు, ముక్కునకు సంబంధించిన ఇబ్బందులు, అజీర్ణము, అగ్నిమాంద్యము, మల మూత్ర బద్ధకాలను పోగొట్టి, జ్ఞాపకశక్తిని పెంచుతుంది. జీర్ణము చేస్తుంది. కాలేయానికి బలాన్ని చేకూర్చి దానిని శుభ్రపరుస్తుంది. కడుపులోని వాతాన్ని పోగొట్టి మెత్తబరుస్తుంది. కడుపులోని చెడుపదార్థాలను తొలగిస్తుంది. క్రిములను చంపుతుంది. అజీర్ణ విరేచనాలను కట్టిస్తుంది. జలుబు చేసే పదార్థాలను తినడం వల్ల కలిగే ఇబ్బందులను తొలగిస్తుంది. సగం ఉడికిన కోడిగుడ్డుతో అల్లాన్ని తింటే వీర్యవృద్ధి అవుతుంది. అల్లము, బెల్లము సమపాళ్ళలో కలిపి తీసుకుంటే నాలుక, అరచేతులు, అరకాళ్ళ మీది పొరలు ఊడడం, కొద్ది కొద్దిగా విరేచనాలవడం అరికడతాయి. బొంగురు గొంతు పోతుంది.



**అల్లం పచ్చడి:** అరుచిని పోగొడుతుంది. జఠరదీప్తిని కలుగజేస్తుంది. పైత్య వాతాలను హరిస్తుంది.

**అష్ట దిక్కులు-గాలులు:**

1. తూర్పుగాలి ఉప్పగా తియ్యగా ఉంటుంది. కఫ పైత్యాలను, వాత రోగాలను, ఉబ్బసాన్ని ఎక్కువజేస్తుంది.
2. ఆగ్నేయగాలి జిగటగా వేడిగా ఉండి, కళ్ళకు మంచి చేస్తుంది.
3. దక్షిణగాలి మంచి ఆరోగ్యాన్ని కలుగజేస్తుంది.
4. నైరుతిగాలి మేహాన్నీ తాపాన్ని పుట్టించి సర్వరోగాలకు కారణమవుతుంది.
5. పశ్చిమగాలి వెగటుగా ఉండి, వేడిజేస్తుంది.
6. వాయువ్యగాలి కారంగా చేదుగా ఉంటుంది. దాహాన్నీ, తాపాన్ని పుట్టిస్తుంది. ఒంటిలోని నీరార్చి, కఫాన్నీ, పైత్యాన్ని తగ్గిస్తుంది.
7. ఉత్తరగాలి చల్లగా ఉంటుంది. ధాతువులకు బలాన్ని కలుగజేస్తుందిగాని జలుబు చేస్తుంది.
8. ఈశాన్యగాలి మధురంగా మనోహరంగా ఉంటుంది. జలుబును, కఫాన్ని పోగొడుతుంది. ఆకలి పుట్టిస్తుంది.

-నీలకంఠాచార్య

ప్రతివారం మీకోసం ప్రత్యేకం

ఫోనొచ్చింది. నన్ను వెంటనే అక్కడికి రమ్మన్నారు.

నేను కంగారు పడ్డాను. కమల్‌సార్ అసిస్టెంట్‌ని తోడు తీసుకుని అక్కడికి వెళ్లాను.

నాలుగు గంటల కల్లా కమల్‌సారు, కంగారుగా తన ఫ్రెండ్స్‌తో కలిసి బయటకు వెళ్లిపోయారట.

రూం బాయ్‌కి అనుమానం కలిగి రిసెప్షన్‌లో తెలిపాడట. తీరా వాళ్లు వెళ్లి చూసేసరికి, విపరీతంగా బ్లీడవుతూ దివ్యక్క స్పృహ తప్పి పడి వుందట.

వెంటనే, హోటల్ వాళ్లు దగ్గరగా వున్న పోలీసుస్టేషనుకి ఫోన్ చేశారుట. స్పాట్‌కి వచ్చిన ఎస్.ఐ. గారు అక్క హ్యాండ్‌బ్యాగ్‌లో దొరికిన రిసీట్‌ను బట్టి గెస్ట్ హౌస్‌కి ఫోన్ చేయించారట. నేను వచ్చి అక్కను గుర్తు పట్టాక, వాళ్లే అంబులెన్స్‌లో ఇక్కడికి తెచ్చి, అడ్మిట్ చేశారు అంటూ ముగించింది.

అదొక నరక ప్రాయమైన వాతావరణం.

నిస్సత్తువగా లేచి, ఐ.సి.యు గ్లాస్ డోర్ దగ్గరికి వెళ్లి లోపలికి తొంగి చూసింది సుజన. అప్రయత్నంగా ఆమె శరీరం జలదరించింది.

లోపల బెడ్ మీద స్పృహ లేకుండా పడి వున్నది దివ్య. ముఖమంతా ఉబ్బి, చెంపల మీద గోళ్ల గుర్తులతో వున్న కూతురుని చూసి కన్నతల్లి మనసు విలవిలలాడింది.

పగవాళ్లకు సైతం జరగకూడని సంఘటన.

గుండెను ఎవరో గట్టిగా పిండేసిన ఫీలింగ్.

చేతికి అమర్చిన కాన్యులాలోంచి, యాంటీ బయోటిక్స్‌తో కూడిన డెక్స్‌ట్రోజ్ సెలైన్ మెల్లగా సిరలోకి దిగుతోంది. అవసరానికి అనుగుణంగా ఇవ్వబడిన ''సెడెటివ్'' దివ్యను అలా పడి వుండేలా చేసింది.

కాకపోతే, అంతమత్తులో కూడా ఒకోమారు దివ్య ఉలిక్కి పడటం గమనించింది సుజన.

చుట్టూ, భరించలేనంత నిశ్శబ్దం. అలాగే లేచి, వరండా చివరన కూర్చుని వున్న అనురూప్ దగ్గరికి వెళ్లింది.

పక్కన కూర్చున్న భార్య ముఖంలోకి సూటిగా చూశాడు అనురూప్. అతని కళ్లలోకి సూటిగా చూడలేక తలదించుకుంది.

అనురూప్ ముఖంలో తెలియని నిర్లిప్తత. అందుకు బలమైన కారణం లేకపోలేదు.

సుజనది, మనసంతా అపరాధ భావన నిండిన పరిస్థితి. కూతురికి ఎంత చనువు ఇచ్చినా, హద్దుల్లో వుండాలని ఆశించిన వాడు అనురూప్. మొదటి నుంచీ, అదే అతని స్వభావం.

ఆ కారణంగానే, డాన్స్ పోటీల విషయంలో సైతం, ఒక స్థాయిలో వద్దని వారించాడు. అర్ధరాత్రి, అపరాత్రి ప్రాక్టీస్ పేరుతో దివ్య కమల్‌తో కలిసి తిరగడాన్ని హర్షించ లేక పోయాడు.

కరెక్ట్ చేయాలని సైతం ప్రయత్నం చేశాడు.

అయితే, అతని మాటలను లెక్కజేసిన వారు లేరు. పైగా, తన అహంకారంతో భర్తను పూచిక పుల్లలా తీసేసి, తన ఆధిపత్యాన్ని ప్రదర్శించాలని చూసింది సుజన.

దివ్యదీ అదే అహంకార పూరిత స్వభావం.

పర్యవసానం... అనూహ్యమైన గుండె కోత.

డాక్టర్ పిలుస్తున్నాడంటూ కబురు తెచ్చింది నర్స్. అనురూప్, సుజన లోపలికి వెళ్లారు.

ఎదురుగా డాక్టర్ మురళి.

''ఎలా వుంది డాక్టర్, మా అమ్మాయికి'' ఆత్రుతగా అడిగింది సుజన. అనురూప్ డాక్టరు సమాధానం కోసం ఎదురు చూస్తున్నాడు.

''మరో నలభై ఎనిమిది గంటల వరకు ఏమీ చెప్పలేం.

ప్రాణానికి ఏమీ ప్రమాదం లేదు. కానీ, బలవంతంగా జరిగిన సామూహిక అత్యాచారం గనుక, ఆ ప్రభావం శరీరం కన్నా, మనస్సు మీద అధికంగా వుంటుంది.

బాగా బ్లడ్ పోయింది. పరిస్థితిని బట్టి రేపు రక్తం ఎక్కించాల్సి వుంటుంది.

అంత సెడేషన్‌లో కూడా, అప్పుడప్పుడు ఉలిక్కి పడుతోందని నర్స్ చెప్పింది. అంటే, సబ్ కాన్షస్‌గా బాగా డిస్టర్బ్ అయిందన్న మాట.

ముందు ఫిజికల్‌గా ట్రీట్ చేద్దాం. తరువాత అవసరాన్నిబట్టి సైకోథెరపీ చేయిద్దాం.

ఏదేమైనా, మా వైపు నుంచి పూర్తి శ్రద్ధ వుంటుంది..'' అంటూ ముగించాడు.

''అంటే, ఈ సంఘటన ప్రభావం పాప భవిష్యత్తుపై వుంటుందంటారా'' అడిగాడు అనురూప్.

''చెప్పలేం. చిన్న వయస్సు అవడంతో, ఆ సెక్సువల్ అసాల్ట్‌ని పాప శరీరం తట్టుకోలేక పోయింది.

ఆ రాస్కెల్స్ అంత ప్రీ ప్లాన్డ్‌గా ప్రవర్తించారు'' చివరిమాట అంటున్నప్పుడు డాక్టర్ గొంతుకలో ధ్వనించిన కోపాన్ని ఇద్దరూ గమనించారు.

''డాక్టర్ గారూ, ఒక్కగానొక్క కూతురు. ఎలాగైనా మీరే కాపాడాలి'' అన్నాడు అనురూప్, రెండు చేతులు జోడిస్తూ.

''అనురూప్ గారూ, ఎంత డాక్టరునైనా, నేనూ ఒక తండ్రినే. కన్నబిడ్డ గురించి మీరు అనుభవిస్తున్న మనోవేదన అర్థం చేసుకోగలను.

కాకపోతే, మా ట్రీట్‌మెంట్ విధానంలో మీరు సహకరించాలి'' అన్నాడు. ''తప్పకుండా డాక్టర్'' అంది సుజన.

అంతలో ఎస్.ఐ.లోపలికి వచ్చాడు.

''సారీ టూ డిస్టర్బ్ యూ, డాక్టర్'' అన్నాడు కరచాలనం చేస్తూ.

''నాటెటాల్. బైదవే వీళ్లు దివ్య పేరెంట్స్'' అంటూ పరిచయం చేశాడు డాక్టర్ మురళి.

నమస్కరించారు సుజన, అనురూప్. హుందాగా ప్రతి నమస్కారం చేశాడు ఎస్.ఐ.

''చెప్పండి సార్, ఎనీ ప్రోగ్రెస్'' అడిగాడు డాక్టర్ మురళి.

''యస్ డాక్టర్. ఆ కమల్‌ను, అతడి స్నేహితులను కారులో పారిపోతుండగా, అన్నవరం దగ్గర అరెస్ట్ చేశాము.

మైనర్ గర్ల్‌ను రేప్ చేసినట్టు కేస్ బుక్ చేసి, రిమాండ్‌కు పంపాము.

రియల్లీ, ఇట్స్ ఎ హారిబుల్ క్రైం.

ప్రొఫెషనల్ డిసీట్.

ఐ విల్ సీ దట్ దే పే హెవీ పెనాల్టీ ఫర్ దెయిర్ యాక్ట్'' అన్నాడు ఎస్.ఐ. సీరియస్‌గా.

''రియల్లీ ఇన్‌స్పెక్టర్. దె డిజర్వ్‌దట్.

కాకపోతే, ఇక్కడ మనం మరో విషయం గమనించాలి. రియాలిటీ షోల పేరుతో యువతను పాడు చేస్తున్న ఛానల్స్ మీద, ఇలాంటి చౌకబారు కార్యక్రమాలను స్పాన్సర్ చేస్తున్న కంపెనీల మీద పబ్లిక్ ఇంట్రెస్ట్‌తో మీరు తప్పక చర్య తీసుకోవాలి.

ఇందులో తల్లిదండ్రుల తప్పుకూడా లేకపోలేదు.

ఆధునికత అంటే, బరి తెగించి బట్టలు విప్పి ''హిపీ గ్నెరేషన్స్'' తో తైతక్కలాడటం కాదు.

మీ పిల్లల్ని ఆరోగ్యకరమైన పోటీలకే పంపండి. అప్పుడు గుర్తింపుతో పాటు, సంస్కృతీ అలవడుతుంది'' అన్నాడు డాక్టర్ మురళి.

సుజన, అనురూప్ తలదించుకున్నారు.

మళ్లీ కలుస్తానని వెళ్లిపోయాడు ఎస్.ఐ.

''ఎస్.ఐ.తో నేనన్న మాటలు మీకు నొప్పి కలిగించవచ్చు. కానీ, అది వాస్తవం. తల్లి దండ్రులు బాధ్యతాయుతంగా లేకపోతే, ఇలాంటి అనర్థాలు తప్పవు'' అన్నాడు డాక్టర్ మురళి.

ఇద్దరూ తల వూపారు.

అంతలో నర్స్ పిలవడంతో, వార్డ్‌లోకి వెళ్లాడు డాక్టర్ మురళి.

దంపతులిద్దరూ మిగిలారు.

నిస్సహాయంగా...

నిర్వేదంగా...

బిడ్డ బ్రతుకు... అగమ్యగోచరంగా

*

సెల్: 93968 52704



## శృతి ప్రేమలో పడ్డది....

కమల్‌హాసన్ కూతురు శృతి ప్రేమలో పడింది. 'బొమ్మరిల్లు' ఫేమ్ సిద్దార్థ, శృతి కలిసి తెలుగులో ఓ సినిమాలో నటిస్తున్న సంగతి తెలిసిందే! వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమా మీద దర్శకుడితో పాటు అందరూ చాలా ఆశలే పెట్టుకున్నారు! అయితే సినిమా పూర్తికావడం సంగతి ఎలా ఉన్నా, శృతి హీరో సిద్ధార్థతో పీకల్లోతు ప్రేమలో మునిగిపోయిందనే వార్తలు షికారు చేస్తున్నాయి. అయితే ఈ పుకార్లు టాలీవుడ్‌లో కన్నా బాలీవుడ్‌లో ఎక్కువ వినిపిస్తుండడం గమనార్హం. ఈ పుకార్లను ఇటు శృతి, అటు సిద్ధార్థ ఇద్దరూ కొట్టిపారేస్తున్నా వీరి మాటలను ఎవ్వరూ నమ్మటం లేదట! ఎందుకంటే శృతి, సిద్ధార్థల సంగతి పదిమందికి తెలిసిందే కదా అంటున్నారు.